గుప్పుమంటున్న గుడుంబా

- తండాల్లో విచ్చలవిడిగా విక్రయాలు
- నియంత్రించడంలో అధికారుల విఫలం

గార్ల: గుడుంబా, గంజాయి రహిత జిల్లాగా మార్చాలని చేస్తున్న ప్రయత్నాలు ఆచరణలో సాధ్యం కావడం లేదు. మండలంలో కాపుసారా విక్రయాల వ్యాపారం మూడుపూలు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది. గార్లలోని అంబేడ్కర్‌నగర్, ఇందిరానగర్, తహసీల్దార్ బజారు, వికలాంగులకాలనీ, జీవంజిపల్లి, పుట్టకోట, పూసలతండా, పూమ్యాతండా, రాంపురం, అంజనాపురం, పినిరెడ్డిగూడెం, మర్రిగూడెం, పెద్దకిష్టాపురం గ్రామాల్లో సైతం గుడుంబా విచ్చలవిడిగా లభిస్తోంది. సంబంధిత శాఖా అధికారులు మాత్రం వచ్చి నామమాత్రంగా తనిఖీలు చేసి వెళ్లిపోతున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. గుడుంబా తాగి వచ్చి భర్తలు నానా ఇబ్బందులు పెడుతున్నారని మహిళలు వాపోతున్నారు. మండల కేంద్రమైన గార్లలోనే గుడుంబా విచ్చలవిడిగా లభిస్తుందంటే, మండలంలోని మిగతా గ్రామాల్లో గుడుంబా విక్రయాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అదే విధంగా మండలంలో యువత గంజాయి, సిగరేట్లకు బానిసలై వారి బంగారు భవిష్యత్‌ను కోల్పోతున్నారు. సంబంధిత జిల్లా ఎక్సైజ్ అధికారులు స్పందించి మండలంలో గుండుంబా విక్రయాలను అరికట్టేలా చర్యలు చేపట్టి, ప్రజల ప్రాణాలను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.


గార్ల మండలంలో గుడుంబా కాస్తున్న స్థావరం

పటిష్టమైన చర్యలు చేపట్టాలి



మండలంలో గుడుంబాను అరికట్టేందుకు ఎక్సైజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించాలి. అదే విధంగా మండలంలో గంజాయిని యువత సేవిస్తూ వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు. గంజాయిని, గుడుంబాను సైతం అరికట్టేందుకు సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

- అలువాల సత్యవతి, సీపీఎం మండల కార్యదర్శి

పోరాటాల్లో భాగస్వాములు కావాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు

నెహ్రూసెంటర్: నేటి ఆధునిక యుగంలో కుల వివక్ష, అంటరానితనం ప్రత్యక్షంగా, పరోక్షంగా కొనసాగుతున్నాయని కుల వివక్ష వ్యతిరేక పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సంఘం జిల్లాస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో దళితులకు కేటాయించిన నిధులను వారి సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, జిన్న లచ్చయ్య, చింత ఎల్లయ్య, మందుల మహేందర్, యాకుబ్, వెంకట్రాములు, సోమారపు ఎల్లయ్య, చంటి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్కైలాబ్‌బాబు

మెనూ ప్రకారం భోజనం అందించాలి


మాట్లాడుతున్న సీడీపీఓ శిరీష

కేసముద్రం: అంగన్‌వాడీ సెంటర్లలో మెనూ ప్రకారంగా పిల్లలకు, తల్లులకు ఆహారాన్ని అందించాలని సీడీపీఓ శిరీష అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని స్త్రీశక్తి భవనంలో అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని, సెంటర్‌లో పిల్లలకు, తల్లులకు నాణ్యత కలిగిన ఆహారం అందించాలన్నారు. 7–3 సంవత్సరాల పిల్లలకు, ప్రతి నెల పేస్ క్యాప్చర్ చేయాలని, పిల్లల బరువు, ఎత్తు సరిగ్గా చూసి, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని టీచర్లను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు దుర్గా, ప్రేమజ్యోతి, విజయ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ హరిషా, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

నెహ్రూసెంటర్/కురవి/దంతాలపల్లి/గార్ల/తొర్రూరు/మరిపెడ: ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లగా మంద కృష్ణమాదిగ చేసిన అలుపెరుగని పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో శాగంటి రమేష్, శేషం కిరణ్, ఎండి.రజియా, కత్తుల రేణుక, చలగొల వెంకన్న, ఎండి.పాష, గుగ్గిళ్ల నవీన్, కందిపాటి బిక్షపతి, దాసరి సంజీవ, పులి సోమయ్య, సతీష్, సుమిత్ర, గుండెల సరిత, గుంటుక రేణుక, నందిపాటి రేణుక, రాము, తదితరులు పాల్గొన్నారు.


నెహ్రూసెంటర్: మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ద్విచక్రవాహనం చోరీ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్ రోడ్డు వద్ద పార్కింగ్ చేసిన పల్సర్ వాహనం చోరీకి గురైన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాలు.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో అటెండరుగా పని చేస్తున్న దీటి శేషాద్రి తన పల్సర్ బైక్‌ను ఈనెల 14వ తేదీ హోలీ పండుగ రోజున జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్ రోడ్డు వద్ద పార్కింగ్ చేసి వెళ్లాడు. సాయంత్రం వచ్చి చూడగా ద్విచక్రవాహనం కనిపించకపోవటంతో టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మహబూబాబాద్ రూరల్: మండలంలోని రెడ్యాల గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తీసుకెళ్తున్న ట్రాక్టరును పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై వి.దీపిక బుధవారం తెలిపారు. ట్రాక్టర్ యజమాని పులిగుజ్జు శ్రీధర్, డ్రైవర్ రాజేష్‌పై కేసు నమోదు చేశామన్నారు.

రిఫ్రిజిరేటర్ బహూకరణ

గూడూరు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బెజ్జం భరత్‌కుమార్ తన తండ్రి వెంకన్న మొదటి వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం రంజిత్ సేవా సమితి ఆధ్వర్యంలో కూల్‌వాటర్ రిఫ్రిజిరేటర్‌ను బుధవారం బహూకరించాడు.

భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

కొత్తగూడ: యువత భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుడు కొత్తపెల్లి రవి అన్నారు. మండలకేంద్రంలోని జీఎల్ నగర్‌లో జరిగిన పీవైఎల్ సమావేశంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభాకరన్న, రాజు, పాపయ్య, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

మహబూబాబాద్ రూరల్: చదువే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని మలిదశ తెలంగాణ ఉద్యమనేత, లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ధరంసోత్ నారాయణ్ సింగ్ అన్నారు. లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పర్వతగిరి జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పాఠశాల హెచ్‌ఎం మందుల శ్రీరాములు, ఉపాధ్యాయ బృందం రవి, రవికుమార్, కందుల ప్రేంకుమార్, ఉమారాణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కేజీబీవీ, ఈదులపూసపల్లి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులను సొసైటీ అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు భవాని, పూజారి వీరయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కోటయ్య, రాంమోహన్, పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు హెచ్‌ఎం పాడుగు నర్సయ్య అందజేశారు.


మహబూబాబాద్ రూరల్: అందజేసిన పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు

కేసముద్రం: మండలంలోని పెనుగొండ జెడ్పీ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కాలేరు యాదగిరి, క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, చంద్రశేఖర్, యర్రం శ్రీరాములు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసుల వితరణ

బయ్యారం: మండలంలోని ఉప్పలపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహబూబాబాద్‌కు చెందిన ఉపాధ్యాయుడు కొండ హనుమంతు తన తల్లి ముత్తమ్మ జ్ఞాపకార్థం రూ.10వేల విలువైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు బుధవారం వితరణ చేశారు. ఇదే విధంగా విద్యార్థులకు బయ్యారానికి చెందిన కత్తి రమేష్, ఉపాధ్యాయులు ఉప్పల శ్రీనివాస్ పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, శ్రీనివాసాచారి, శ్రీను, రత్తు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి


ఇన్విజిలేటర్లకు ఆర్డర్ కాపీ అందిస్తున్న ఎంఈఓ

నెల్లికుదురు: ఈనెల 21నుంచి వచ్చే నెల 4వరకు జరుగునున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ రాందాస్ తెలిపారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో బుధవారం పదో తరగతి సెంటర్‌లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందించి, అనంతరం ఎంఈఓ మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని 9ప్రభుత్వ పాఠశాలల నుంచి 358 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొంటారని తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలో రెండు సెంటర్లల్లో ఇద్దరు సీఎస్‌లు, ఇద్దరు డీఓలు 20 మంది ఇన్విజిలేటర్లతో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయని 5నిమిషాల ముందు సెంటర్‌లోకి అనుమతిస్తామన్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం


మాట్లాడుతున్న భాస్కర్

తొర్రూరు: ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు చిట్టిమళ్ల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో భాస్కర్ మాట్లాడారు. దేశంలోని ఏ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టలేదని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యుత్సాహంతో వర్గీకరణ బిల్లు ఆమోదించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు చదల యాకాంతం, గొడిశాల నవీన్, యనమల రాకేష్, అనపర్తి నగేష్, గార అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

నెల్లికుదురు: ఎస్సీలను ఏబీసీలుగా విభజించడానికి ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర ఉభయసభల ఆమోదానికి వ్యతిరేకంగా బుధవారం మాలమహానాడు ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి రమేష్, రాంబాబు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు హర్షణీయం

పెద్దవంగర/నెల్లికుదురు/తొర్రూరు/కేసముద్రం: బీసీ రిజర్వేషన్ బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షణీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఉద్యోగ, విద్య, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని సీఎం రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగు మురళీ గౌడ్, పూర్ణచందర్, శ్రీనివాస్, జాను, దేవేంద్ర, హరికృష్ణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.


పెద్దవంగర: సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ


గార్ల: కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ..

గార్ల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల కంటి పరీక్షలు నిర్వహించి, కంటిచూపు తగ్గిన విద్యార్థులకు కంటి అద్దాలను బుధవారం మండల ప్రభుత్వ వైద్యాధికారి రాజ్‌కుమార్ జాదవ్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కె వైద్యురాలు సాయిలక్ష్మి, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, కోట్యానాయక్, తారా, సుందర్‌లాల్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: ఆర్‌బీఎస్‌కే తొర్రూరు వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, ఆదర్శ పాఠశాల, మునిగలవీడు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రమ్య, ఆర్‌బీఎస్‌కే బాధ్యులు అశోక్, రేణుక, నిర్మల పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రేషన్‌కార్డుకు మినహాయింపు ఇవ్వాలి

గార్ల: రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుకు రేషన్‌కార్డుకు ముడి పెట్టకుండా అర్హులందరూ దరఖాస్తు చేసుకునేలా వీలు కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న డిమాండ్ చేశాడు. బుధవారం గార్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

చెక్ డ్యాం పనులు నిలిపివేత

నెల్లికుదురు: మండలంలోని కాచికల్ శివారు ఆకేరు వాగులో నిర్వహిస్తున్న చెక్ డ్యాం పనులు నిలిపివేసినట్లు తహసీల్దార్ కోడి చింతల రాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. చెక్ డ్యాం నిర్మాణంలో కాంట్రాక్టర్ అవకతవకలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పనులను నిలిపివేసినట్లు పేర్కొన్నారు.

సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

తొర్రూరు: ఈనెల 23న హన్మకొండలో జరిగే ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సంఘ మాజీ డివిజన్ అధ్యక్షుడు మేకల కుమార్ అన్నారు. ఈ మేరకు ఎస్‌ఎఫ్‌ఐ సమ్మేళనం పోస్టర్లను బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రమేష్, యాదగిరి, కిరణ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన కారోబార్ వెంకటయ్య కుటుంబ సభ్యులకు ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది రూ.10వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ అప్సర్ పాష, కార్యదర్శులు, కారోబార్లు పాల్గొన్నారు. పెద్దవంగర: మండలంలోని అవుతాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ మహ్మద్ యాకుబ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మండల కాంగ్రెస్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ బాధిత 50కేజీల బియ్యంతోపాటు రూ.3వేల ఆర్థికసాయం అందజేశాడు.

పాఠశాల వార్షికోత్సవం

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో పీఎం శ్రీ స్పోర్ట్స్, స్కూల్ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. హెచ్‌ఎం ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గిరిజ, శ్రీవాణి, సంజీవ, రంజాన్‌అలీ పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

బయ్యారం: అసంఘటితరంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ బుధవారం పిలుపునిచ్చారు.

ఉద్యమకారుల కమిటీ ఎన్నిక

దంతాలపల్లి: మండలంలో బుధవారం తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా మిడుతపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా కారుపోతుల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

అంకెల గారడీగా బడ్జెట్

నెహ్రూసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీల ఉందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన అంకెలతో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు మొక్కుబడిగా కేటాయింపులు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

‘108’లో ప్రసవం

బయ్యారం: మండలంలోని కంబాలపల్లికి చెందిన మైకిల్ సింధుజా పురిటినొప్పులతో బాధపడుతుండగా కుటుంబసభ్యులు 108లో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా నొప్పులు ఎక్కువ కావటంతో ఈఎంటీ నవీన్, పైలట్ రాంబాబు డెలివరీ చేశారు. సింధూజకు ఆడశిశువు జన్మించింది. చికిత్స నిమిత్తం గంధంపల్లి పీహెచ్‌సీకి తరలించారు.

జీవన్‌ధార బావి నిర్మాణ పనులు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని మాధవాపురం గ్రామంలో జీవన్ ధార బావి నిర్మాణ పనులకు మాజీ ఎంపీటీసీ, గ్రామ పెద్ద మద్ది వెంకటరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నగేష్, చిన్నరామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

సన్మానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో బుధవారం గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏజీపీగా నియామకం అయిన ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, కళాకారుడు బండపల్లి వెంకన్న గౌడ్, జాతీయస్థాయిలో కాంస్య పతకం సాధించిన కానిస్టేబుల్ కొంపల్లి అంజయ్య గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ సన్మానించారు.

మల్లు స్వరాజ్యానికి నివాళి

నెల్లికుదురు: దున్నేవాడిదే భూమి కావాలని, అణగారిన వర్గాల వారిని వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్గించేందుకు పోరాడిన విప్లవ ధృవతార మల్లు స్వరాజ్యం అని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు అన్నారు. స్థానిక విశాంత్రి భవనంలో స్వరాజ్యం వర్ధంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తోట యాకన్న, వెంకన్న, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాకమ్మకు సన్మానం



మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్ డాక్టర్ దేవులపల్లి రామానుజారావు కళామందిరిలో దర్శనిధి సాహిత్య పురస్కారాల ప్రధానోత్సవంలో భాగంగా మంగళవారం రాత్రి సాహిత్య పురస్కారాలు అందజేశారు. జిల్లా కేంద్రానికి చెందిన రచయిత్రి డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మకు తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారం, రూ.5వేల నగదును తెలంగాణ సారస్వత అధ్యక్షుడు ఎట్లూరి శివారెడ్డి, తెలంగాణ ప్రణాళిక మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి అంజేశారు.

ఘనంగా వీడ్కోలు


పెద్దవంగర: బొమ్మకల్లు ఉన్నత పాఠశాలలో..


డోర్నకల్: జెడ్పీహెచ్‌ఎస్‌లో..


కేసముద్రం: పెనుగొండ జెడ్పీ హైస్కూల్‌లో వీడ్కోలు సమావేశం..


దంతాలపల్లి: ఉపాధ్యాయులతో విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఉపాధ్యాయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేసి విద్యార్థులతో తనకు ఉన్న అత్మీయతను చాటుకున్నారు.

క్లుప్తంగా

ఇఫ్తార్ విందు



గార్ల: గార్లలోని గణేశ్ యువసేన కమిటీ ఆధ్వర్యంలో హిందువులు బుధవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అదే విధంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో యువత కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరులకు మజ్జిగ, మినరల్ వాటర్ బాటిళ్లను వితరణ చేశారు. కార్యక్రమంలో గణేష్, కట్ట రమేష్, కమల్ అగర్వాల్, విశాల్‌జైన్, ప్రవీణ్, రాకేష్ పాల్గొన్నారు.

తెలంగాణ రైతు సంఘం జిల్లా సమితి ఎన్నిక


నాగేశ్వర్‌రావు, అధ్యక్షుడు

నెహ్రూసెంటర్: తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నెల్లూరి నాగేశ్వర్ రావు, మేక వీరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బయ్యారం మండలంలో ఇటీవల జరిగిన సంఘం జిల్లా 3వ మహాసభలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చొప్పరి శేఖర్, బుడమ వెంకన్న, తూటి వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కళింగరెడ్డి, రాగం రమేష్, తండ సతీష్, కోశాధికారిగా అజ్మీర వీరన్న ఎన్నికయ్యారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై అవగాహన



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి వద్ద మండలంలోని సంధ్రాళ్లగూడెం గ్రామ లబ్ధిదారులకు బుధవారం అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, ఎంపీడీఓ రఘుపతిరెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఏఈలు లాల్ సాబ్, వెంకటరమణ, జక్క లక్ష్మి, లక్ష్మయ్య, బోడ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

రూ.35వేల ఆర్థికసాయం



కేసముద్రం: మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన గుజ్జునూరి యాకయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు స్పందించిన బాల్యమిత్రులు బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి, రూ.35వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్, మహ్మద్ జావిద్, రాజయ్య, వెన్ను భిక్షపతి పాల్గొన్నారు.

చెక్ డ్యాంలు నిర్మించాలి



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ నియోజకవర్గంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న వీఎస్.లక్ష్మీపురం, అయోధ్య, ఆలేరు, రావిరాల, రాజులకొత్తపల్లి గ్రామాల పరిధిలో గల చెరువులు, కుంటలు, చెక్ డ్యాములకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. హైదరాబాదు సచివాలయంలో గల రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యాలయంలో నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జాను ఎమ్మెల్యే కలిసి వినతిపత్రం అందజేశారు.

‘మూడేళ్లుగా సాగు చేసుకోనివ్వడం లేదు’

మరిపెడ: వ్యవసాయ క్షేత్రానికి దారివ్వకుండా మూడేళ్లుగా సాగు చేసకోనివ్వడం లేదని మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ధక్నాతండాకు చెందిన రైతు జాటోతు బాలాజీ అన్నారు. బుధవారం పడావు పడ్డ వ్యవసాయ క్షేత్రంలోన తన కుటుంబ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేశాడు. బాధిత రైతు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ధక్నాతండాకు చెందిన రైతు జాటోతు బాలాజీకి 2.25 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వ్యవసాయ క్షేత్రం అదేతండాకు చెందిన మరో రైతు గెట్టు మీదుగా ఉండడంతో అతను రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సదరు వ్యక్తిపై కేసు నమోదు అయిందన్నారు. ఇటీవల చంపుతానని బెదిరిస్తుండడంతో కుటుంబంతో సహా హైదరాబాద్ వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నానని విలపించాడు. ఇప్పటికైన అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధిత రైతు బాలాజీతోపాటు అతని తల్లి, సోదరుడు కలిసి వేడుకున్నారు.